కథలు :

# చిన్నపని

పెద్దిరాజు

"రేషన్‌బియ్యంకోసం కోసుడుదూరం పోవాలా ? సేరుబియ్యమేగా కోంటి సుబ్బయ్య కొట్లోతెస్తా".

రేషన్‌కాడయితే తోసుకుచావాలి, కోమటిసుబ్బయ్యయితే బెల్లమ్ముక్క పెడతాడు. అందుకని నసుగుతున్నాడు చిన్నోడు.

"ఏంమాటలు నేర్చావయ్యా ! నాలుగడుగులులేవు కోసుడుదూరమయిందా నీకు? నేసెప్పగానేఎల్తే యీపాటికి తిరిగొచ్చేవాడివికాదూ ?"

దూరాభారాల్లోకూడా ఎవరికొలమానంవారిది. ఉన్నదూరాన్ని నాలుగింతలుచేసి వాడుచెప్తే, నాలుగడుగుల్లోకిమార్చి ఆమె చెబుతుంది.

పైగా సేరుకుమూడుకాన్లు మండబెట్టుకుంటాడు సెట్టి, అందులో సగానికీసగం రాళ్ళు, తేరగాపోసుకుంటానికి మూడుకాన్లంటేమాటలా, ఈపూటకి పచ్చిపులుసు సేసుకోఒచ్చు."

ఈమాటతో రేషన్‌షాపుకు పోవటమే నయమనిపించింది. అమ్మచేసే పచ్చి పులుసు కమ్మదనంగుర్తొచ్చి నోరూరింది, సంచితీసుకుని బయల్దేరటానికి సిద్ధమైనాడు చిన్నోడు.

---

# వెలుగు

మిత్రుని కాల్చిచంపినతర్వాత-
కనులు కన్నీరుపెట్టకూడదని
కంటిరెప్పలమీద పోలీసులు
కాపలాకూర్చున్నారు
మిత్రుని అడుగుజాడలపైన
సిఐడి నిఘావుంచి
అడవి, వూరు, ముందూవెనుక
తుపాకీ తోరణాలుకట్టి-
భయపడనికాళ్ళను భయపెట్టిస్తామని
ఇనుపబూట్ల ఆర్భాటం
బాధేకాని-
భయంలేనికన్నులలో

పొడిచిన ఎర్రమందారాలు
పోలీసులు దీపాలార్పిన ఆ చీకట్లో
వెలుగయి-
కాలుతున్న మిత్రునిశవంచుట్టూ
పోలీసులు వెలుగుపాకకూడదని
తుపాకీలుపట్టుకొని

వాళ్లపిచ్చికానీ-
తుపాకీభయానికి
వెలుగు గుండె ఆగి చచ్చిపోతుందా ?
తుపాకీదెబ్బకు
చావులేని వెలుగుగుండె కాలుతుందా ?

"పావలాకాని సేరుబియ్యానికిపోతే మిగిలినమూడూకాన్లూ, కానిబెల్లం, కాని చింతపండు, దమ్మిడి ఎండుమిరపకాయలు, దమ్మిడి ఉల్లిపాయలు తీసుకుని మిగిలిన దమ్మిడి పెట్టి పటికిబెల్లం కొనుక్కో"మని అయిదణాలులెక్కపెట్టి పొట్లంకట్టి సంచిలోవేసి 'జాగ్రత్తనాయనా'అని చెప్పిపంపింది.

'అమ్మ ఎంతమంచిదో'ననుకుంటూ పరుగుతీశాడు చిన్నోడు

కాయలా పరుగెత్తుతున్న వాడ్ని "సిన్నగా ఎల్లాసిన్నా"అని హెచ్చరించి 'బాబు. మనసుకుదిరితే మందులసంచి' అనుకుని మురిసిపోయిందిఅమ్మ.

కొట్టుదగ్గరజనం ఒత్తిడిగావుంటే ఎలాదూరివెళ్ళాలో ఊహించుకుంటూ పరుగెడుతోన్న చిన్నోడికి చప్పున గుర్తొచ్చింది రేషన్‌కార్డు.

వేగంగావెళ్ళేకాళ్ళను స్లోచేసి రివర్సుగేర్‌లోలా వెనక్కునడిచి, ఉత్తిచేతుల్తో టర్నింగ్‌కోసి ఇంటికేసితిరిగి స్పీడు అందుకున్నాడు చిన్నోడు.

బంతిలా తిరిగొచ్చిన చిన్నోడ్నిచూసిన అమ్మకు చూరులోదాచిన కార్డు గుర్తొచ్చింది.

"అయ్యో నామతిమండ, పాపిష్టిదాన్ని బిడ్డనెంత బాధపెడతన్నానమ్మో"అని నొచ్చుకుని,

'ఇదెక్కడి! షేశాపమ్మ! అట్టముక్కకున్న ఇలువ మనిసి మాటకులేదు. అక్కడికది దర్మంగా ఇస్తారా అంటే అదీలేదు ఆరుగురికిచ్చే బత్తెం ముగ్గురికి చాల్దు. పూటకి టికానా లేనోళ్ళు ఒక్కసారి తెచ్చుకోలేక పల్లీఎల్తె, టాకు అయిపోయిందని సెప్పి దేకునమ్ముకుంటారు ఈ అన్నాయం మన్నుగలవ! జనాన్ని సల్లుల్ని మాడ్చినట్లు మాడ్చి ఈల్లేం బావుకుంటారు? బెమ్మంగారు చెప్పినట్టు ఏదో యినాసకాలం దాపరించింది."

ఆక్రోశంతో శాపనార్థాలుపెడ్తూ చూరులోకార్డు వెతికి చేతిలోపెట్టి మరొక్కసారి మెల్లగా వెళ్ళమని చెప్పి సాగనంపింది.

ఈమెకి బ్రహ్మంగారి కాలజ్ఞానమైతే తెల్సిందిగాని సమకాలీన జ్ఞానంలేనట్టుంది.

స్వాతంత్ర్యంవచ్చి పద్దెనిమిది మాసాలే అయింది. కొద్ది సంవత్సరాల్లో రామరాజ్యం లాంటి శ్రేయోరాజ్యం స్థాపిస్తామని నాయకులు ఉద్ఘాటిస్తూంటే వినాశకాలాన్ని వూహిస్తుందేమిటీ?

.... .... .... .... ....

639

బియ్యం తీసుకుని రయ్యిన ఒస్తున్నచిన్నోడు సెంటర్లోకి రాగానే అడ్డరోడ్డులోంచి అదిరిపాటుగా వచ్చిన సైకిల్ ఢీ కొట్టి తిరిగి చూడకుండా ఉడాయించింది

తోటి మనిషికి తననించి హానిజరిగిందని విచారించటానికి కూడా వీలులేనంత బిజీ అయిపోయింది గాబోలుజగం.

బిళ్ళబీటుగా పడిన చిన్నోడు ఒక పొర్లుపొర్లి లేవబోయి కాలుకలుక్కుమనగా కెవ్వున కేకవేసి ఒంటికాలు మీద నిలబడి దెబ్బతగిలిన కాలు మోకాలుదగ్గర ఎత్తిపట్టుకుని విలవిల్లాడుతున్నాడు.

సైకిల్ చక్రం శీలమండ మీంచి జారిపోయిందేమో గిలకపాటు తప్పి పాదం సీల ఊడిన సిగ్నల్‌రెక్కలా వేలాడుతున్నది.

దెబ్బవల్ల కలిగిన నొప్పికన్న కాలు పనికిరాకుండా పోతుందన్న భావమే వాణ్ని భయపెట్టి బావురుమని ఏడిపిస్తున్నది.

అమ్మో నాకాలు.... అమ్మో నాకాలు....

శోకాలుపెడుతున్నాడు....

సంచిలోనుంచి ఒలికిపోయిన బియ్యం ఎండుమిరపకాయలు ఉల్లిపాయలు చెల్లాచెదురుగాపడి అప్పటికే పెద్దగుంపుగా పోగయిన జనంలాకాక అచేతనంగా పడివున్నాయి.

గుమిగూడిన జనం సానుభూతివాక్యాలు, సాశ్వనయనాల్తో ఏమీచేయలేక పాలుపోక కళవళపడుతున్నారు. ఒకాయనైతే 'హద్దుమీరి' సైకిల్ తొక్కినవాణ్ణి పట్టుకుని దేహశుద్ధి చేయాల్సిందని గట్టిగా చెబుతున్నాడు.

క్షణాలు భారంగా గడుస్తున్నాయి
చిన్నోడు దీనంగా ఏడుస్తున్నాడు
జనాలు దీర్ఘంగా విచారిస్తున్నంతలో
మందినిచీల్చుకుని ముందుకువచ్చాడు.

చివర్లునలిగి పోగులు వేలాడుతున్ననిక్కరు, మాసికలువేయటానికికూడా వీలు లేకుండా చినిగినబనీను, చెమటతోతడిసి అరి అట్టకట్టుకుపోయిన బట్టలతో కొలిమిలో కాలిచల్లారిన ఇనపముక్కలావున్న యువకుడు తిన్నగా చిన్నోడిదగ్గరకువెళ్ళి

"బాబూ నీకేంఫర్వాలేదు"అని ధైర్యంచెబుతూ, వాణ్ని రెండుచేతుల్తోఎత్తి కాళ్ళు చార్లగాబాపి కూర్చోబెట్టాడు. తను వాడిముందు చతికిలబడికూర్చుని కుడికాలు వాడిగజ్జలో పోటీపెట్టి దెబ్బతగిలినకాలి మోకాలుదగ్గరనుంచి చేతుల్తోసవరదీస్తూవచ్చి మడంపట్టుకుని ఒక్కగుంజుగుంజాడు. కిటుక్కుమని గిలకపాటులో పడిపోయింది. జేబులోంచి సహజంగానే మాసినతన చేతిగుడ్డతీసి కదలకుండా కట్టుకట్టి, ఒలికిపోయిన

640

బియ్యం వెయ్యాలను సంచిలోకి ఎత్తి చిన్నోడ్ని ఎత్తుకుని "ముందు డాక్టర్ దగ్గరకు ఎల్దాం. తర్వాత మీయింటికి తీసుకెళ్తాను ఏం?" బుజ్జగిస్తూ తీసుకువెళుతున్నాడు.

బిగబట్టిచూస్తున్నజనం ఒక్కసారి ఊపిరిపీల్చుకుని "అబ్బా ఏమిచొరవ, ఏమి చొరవ, ఏమితెలివి, ఏమిసమయస్ఫూర్తి" అని విస్తుపోయి తెగమెచ్చుకుంటున్నారు.

"ఇంతమందిలోనూ ఒక్కరికీతోచలేదు" నొచ్చుకున్నాడు ఒకనల్లకళ్ళజోడు.

"మనకెలాతడుతుంది? అతను సోషల్‌వర్కరై వుంటాడు"— ఒకషోకేలా.

"సోషల్‌వర్కర్ అలానేవుంటాడా? చేతిపనివాడులావుంటే"— ఒక లిపికిచి

"అతను ఎవరైనప్పటికీకూడా ఎముకవైద్యం తెలిసినవాడు"— పంతులుగారు వివరించేరు.

"ఆదేంకాదు, వాడెవడోనాకుతెలుసు" కొత్తఖండాన్ని మొట్టమొదట కనిపెట్టిన వాళ్ళా ఎలుగెత్తిచాటాడు ఓ ఖద్దరుకండువా.

"వాడా.... వాడు.... కమ్యూనిస్టు" ఆ మాటల్లో అసహాయమైన ఈర్ష్య ధ్వనించింది.

అందరూ అటుతిరిగారు.

చూపువేటుదూరంలో పోతున్న వాడివీపు అకాశమంత విశాలంగా కనపడు తున్నది.

---

'వద్దు
మరణానంతర ప్రశాంతి కోసం
స్వేచ్ఛను త్యాగం చెయ్యొద్దు'

'రాస్తున్న పెన్నువదిలి
పదునైన మరోదానికోసం వెతుకుతాను'

వెలువడింది.

కె. రాంమోహన్‌రాజు

కవిత

## రోడ్డు మీద సూర్యుడు

ప్రతులకు, వివరాలకు: సృజన, హనుమకొండ - 506 001